# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

లంగర్‌హౌస్: ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వాసవీ విద్యాసంస్థల ప్రెసిడెంట్ పి.రాంమోహన్‌రావు అన్నారు. వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్, వాసవీ ఇంజనీరింగ్ కళాశాల, నారాయణగుడలోని ఐపీఎం బ్లడ్‌బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరంలో 307 మంది విద్యార్థులు రక్తదానం చేసి సేవా భావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో వాసవీ విద్యా సంస్థల కార్యదర్శి క్రిష్ణమూర్తి, సీఈఓ బాలాజీ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌వీ రమణ, ఎన్‌ఎస్ఎస్ అధికారి రామక్రిష్ణ పాల్గొన్నారు.



**రక్తదానం చేస్తున్న విద్యార్థులతో విద్యాసంస్థల కార్యదర్శి కృష్ణమూర్తి**


epaper.sakshi.com

సాక్షి హైదరాబాద్ Wed, 25 September 2019
https://epaper.sakshi.com/c/43979450